జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

బుధవారం 15-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8




నల్గొండ, జులై 14 :

వర్షాభావ పరిస్థితులు జిల్లాను కరువుకోరల్లోకి నెట్టేసే పరిస్థితి కనిపిస్తున్నది. రుతుపవనాలు ప్రారంభమై 43 రోజులు గడిచినా సాధారణ వర్షపాతం కూడా నమోదు కాక జిల్లావ్యాప్తంగా నాట్లు వేయలేని పరిస్థితి నెలకొన్నది. కోసిన నారు మడులు ముదిరిపోతుండగా అడపాదడపా కురిసిన కొద్దిపాటి వర్షానికి వేసిన పత్తి విత్తనాలు మొలకెత్తక కొన్ని, మొలకెత్తినవి ఎండిపోతూ మరికొన్ని రైతులను కన్నీరు పెట్టిస్తున్నాయి. మెట్టప్రాంతాల్లోని మండలాల్లో భూగర్భ జలాలు 17 మీటర్ల లోతుకు పడిపోగా సగటున జిల్లాలో ఎనిమిది మీటర్లలోతుకు పోతేగానీ నీరు లభించడం లేదు. జిల్లా కేంద్రమైన కరీంనగర్‌లో 15 మీటర్ల లోతుకు నీరుపడిపోయింది. అన్ని మండలాల్లోనూ బావుల కింద పోసిన నారు మడులు ముదిరిపోతున్నాయి. బోరుబావుల ఆధారంగా రైతులు కేవలం 31,866 ఎకరాల్లో మాత్రమే నాట్లు వేశారు. 2.47,000 ఎకరాల్లో వర్షం లేని కారణంగా నాట్లు వేయలేని పరిస్థితి ఉన్నది. అప్పుడప్పుడు కురిసిన బట్టతడుపు వానతో రైతులు వర్షాలు కురుస్తాయనే ఆశతో 35,550 ఎకరాల్లో వేలాది రూపాయలు వెచ్చించి పత్తి విత్తనాలు వేశారు.



## ఖరీఫ్‌ను కాటేస్తున్న వర్షాభావం

### జులై 10 దాటినా కనురించిన వరుణుడు

### ఏపుగా పెరుగుతున్న నారు... కురువని వర్షం



## భరోసా సెంటర్ కు వచ్చేవారికి తగిన ప్రాధాన్యం కల్పించాలి

- న్యాయమూర్తి మాధవిలత

ఎస్పీ అక్షంక్ష్ యాదవ్

- ఆర్డీఓ కృష్ణ రెడ్డి

4 లో..

పోలీసుల తనిఖీలలో ప్రజలు

## వాహనదారులు పూర్తి సహకారం అందించాలి : సీఐ

- హుజూర్ నగర్ లో విస్తృత వాహన తనిఖీలు

26 వాహనాలు సీజ్,ఒకరీ పై కేసు నమోదు

6 లో..





## ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాలి

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

5 లో..

# పోచంపల్లికి అభివృద్ధి జోష్.. రూ.7.90 కోట్లు

### ఈవీ పారిశుధ్య వాహనాల ప్రారంభం

### - ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**భూదాన్ పోచంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి):** పోచంపల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం సమీక్షించారు. హెచ్ఎండీఏ నిధులతో మినీ ట్యాంక్‌బండ్, రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్స్, అమృత్ పథకం కింద రిజర్వాయర్ తదితర పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.7.90 కోట్ల నిధులు కేటాయించామని, పనులను నాణ్యతతో గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పెద్ద చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు.అదే రోజు మున్సిపాలిటీలో రెండు నూతన ఎలక్ట్రిక్ పారిశుధ్య వాహనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ వాహనాలతో ఇంటింటా చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగి పట్టణ పారిశుధ్యం మెరుగుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, కమిషనర్ అంజన్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్ట్ లతో ప్రజా స్వామ్యా హక్కులను కాలరాస్తున్న కాంగ్రెస్

### -తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు



**చివ్వేంలజూలై14 (ప్రజాజ్యోతి):** వామపక్ష విద్యార్థి సంఘాలు,యువజన సంఘాల ఆధ్వర్యంలో పెండింగ్ స్కాలర్షిప్ లు,ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలనీ కోరుతూ "చలో సెక్రటేరియట్ ముట్టడి పిలుపు నేపథ్యంలోఈరోజు తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు,ప్రజా తంత్ర విద్యార్థి సంస్థ (డి ఎస్ ఓ) జిల్లా కార్యదర్శి భాషిపంగు సునీల్ లను ముందస్తుగా అరెస్ట్ చేసిన చివ్వేంల ఎస్ ఐ వెంకన్న మరియు పోలీస్ సిబ్బంది.ఈ ముందస్తు అరెస్ట్ సందర్భంగా తెలంగాణ యువజన సంఘము రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్షిప్ లను,ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయకపోవడం తో లక్షలాది మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయి కూడా ఉత్తీర్ణత సాధించిన సర్టిఫికెట్ లను తీసుకోలేని దీన స్థితి లో ఉన్నారని దేశ చరిత్రలోనే ఇప్పటి వరకు ఇటువంటి దౌర్భాగ్యమైన సంఘటనలు జరగలేదని అన్నారు.ముఖ్య మంత్రి వద్దే విద్యా శాఖ ఉన్నప్పటికీ కూడా అటు ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యల ఆవేదన,ఇటు విద్యార్థుల ఆందోళన అరణ్య రోధన గానే మిగిలిపోతుంది అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర ఏళ్ల పాలనా ముగిసిన విద్యా శాఖ మంత్రి ని నియమించకపోవడం శోచనీయం అని,గత ఎన్నికల సందర్భంగా పెండింగ్ స్కాలర్షిప్ లు,రియంబర్స్ బకాయిలను విడుదల చేస్తామని మ్యాని ఫెస్టో లో ప్రకటించి, హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ళు గడుస్తున్నా విద్యా రంగా సమస్య లు పరిష్కారించకుండా సమస్య పై ప్రశ్నిస్తే, పోరాడితే ముందస్తు అక్రమ అరెస్ట్ లు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగా సమస్యల పరిష్కారం లో పూర్తిగా విఫలం అయింది అని అన్నారు.

# చలో సచివాలయానికి వెళ్తుండగా పీవైఎల్ నేతల అరెస్టు




**భూదాన్ పోచంపల్లి, జూలై 14 (ప్రజాజ్యోతి):** పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న చలో సచివాలయం కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా భూదాన్ పోచంపల్లి పీవైఎల్ పట్టణ కార్యదర్శి పగడాల శివ, పట్టణ నాయకుడు పోతగల నరసింహాతో పాటు జిల్లావ్యాప్తంగా పీడీఎస్‌యూ, పీవైఎల్, వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని పీవైఎల్ నాయకులు తీవ్రంగా ఖండించారు.శాంతియుతంగా ఆందోళన చేపట్టే నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వారు పేర్కొన్నారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులు, నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పీవైఎల్ నాయకులు డిమాండ్ చేశారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

### - ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులు గౌడ్



**గరిడేపల్లి,జూలై 14 (ప్రజా జ్యోతి):** ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ ప్రభుత్వానికి--ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు కేటాయించాలని గరిడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొండ సైదులు గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ,సమాజ హితమే లక్ష్యంగా ఎలాంటి జీతభత్యాలు లేకుండా ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తున్న పాత్రికేయుల సంక్షే మాన్ని ప్రభుత్వాలు విస్మరించ కూడదన్నారు.గతంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,గృహాలు కల్పిస్తామని పలుమార్లు హామీలు ఇచ్చినప్పటికీ అవి ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించి ఇళ్లు మంజూరు చేయడం ద్వారా వారి సేవలకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ అంశంపై రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గరిడే పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ సీనియర్ పాత్రికేయులు ముచ్చర్ల గోపాల కృష్ణ,మేక పోతుల వెంకటేశ్వర్లు, తాటికొండ లక్ష్మణ్,కుక్కడపు గురవయ్య చాగంటి వీరయ్య,కడారి వెంకటేశ్వర్లు, కొలిపాక జగదీష్,మేకపోతుల శేఖర్, సంద్ర శివ,కుర్ర గోపి,వల్లపుదాసు జోష్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని కులాల పెద్దలతో ఆదివారం నాడు సమావేశం

### చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూరు, జులై ,14(ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలో చనిపోయిన వారికి నిర్వహించే అంత్యక్రియలకు అయ్యే ఖర్చును పారదర్శకంగా, అందరికీ ఆమోదయోగ్యంగా నిర్ణయించేందుకు స్థానిక కులపెద్దలతో రాబోయే ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కౌన్సిల్ సమావేశంలో చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్ణయించింది. ఇట్టి సమావేశంలో కులపెద్దల అభిప్రాయాలు, సూచనలు స్వీకరించి, వాటిని పరిశీలించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించబడింది. పేద కుటుంబాల్లో ఎవరైనా చనిపోయినప్పుడు అంత్యక్రియలు నిర్వహించుటకు నానా ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల విన్నపం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అదేవిధంగా, ప్రతిరోజూ ఉపాధి కోసం వచ్చే కూలీల సౌకర్యార్థం గుండ్రేపల్లి చౌరస్తాను ప్రత్యేక "లేబర్ అడ్డాగా కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించడం జరిగింది. పట్టణ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడంతో పాటు మెరుగైన పౌర సేవలు అందించేందుకు చండూరు మున్సిపాలిటీ కట్టుబడి ఉందని అన్నారు.ఇట్టి సమావేశంలో వైస్ చైర్మన్ బూతరాజు దశరథ, కౌన్సిలర్లు తేలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత, జెల్ల ధనమ్మ, కొన్రెడ్డి మధు, కోడి సుష్మ, కలిమికొండ పారిజాత, కో ఆప్షన్ సభ్యులు ఖలీల్, కల్లెట్ల చంద్రకళ, మొగుదాల సత్తమ్మ, షేక్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## వైఐఓఈ-కేజీబీవీలో బైపీసీ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం



**గరిడేపల్లి, జూలై 14 (ప్రజా జ్యోతి):** గరిడేపల్లి మండలంలోని యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్--కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (వైఐఓఈ --కేజీబీవీ)లో ఇంటర్మీడియట్ బైపీసీ కోర్సులో సీట్ల భర్తీ కోసం 2026 - 27 సంవత్సరానికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ వై.శైలజ తెలిపారు.అర్హత కలిగిన విద్యార్థులు అవసరమైన ధ్రువపత్రాలతో వెంటనే కళాశాలను సంప్రదించి ప్రవేశాలు పొందాలని సూచించారు. పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున విద్యార్థులు ఆలస్యం చేయకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సంబంధిత యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్--కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఫోన్ నం.9951319952 నేరుగా సంప్రదించాలని ఆమె తెలిపారు.

## పెండింగ్ కేసులను త్వరితగిన పరిష్కారం చేయాలి

-స్టేషన్ కి వచ్చే వారితో మర్యాదగా మెలగాలి

-సివిల్ వివాదాల్లో తల దూర్చితే వేటు తప్పదు

-డి ఎస్పీ రవీందర్



**భువనగిరి,జులై 14(ప్రజాజ్యోతి):** భువనగిరి డీఎస్పీ బి. రవీందర్,భువనగిరి మహిళా పోలీస్ స్టేషన్ మరియు భువనగిరి,టౌన్ పోలీస్ స్టేషన్లను సందర్శించి స్టేషన్ల, పనితీరు,రికార్డులు పెండింగ్ కేసులు తదితర అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా డి ఎస్పీ మాట్లాడుతూ,పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి పిటీషనర్,బాధితుడితో పోలీసులు మర్యాద పూర్వకంగా,సానుభూతితో వ్యవహరించాలని సూచిం చారు.ప్రజలతో గౌరవ ప్రదంగా వ్యవహరించినప్పుడే పోలీసుల,పట్ల విశ్వాసం గౌరవం పెరుగుతుందని తెలిపారు.అలాగే,పోలీసు సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించినప్పుడే సమాజంలో పోలీస్ శాఖకు మంచి గుర్తింపు లభిస్తుందని అన్నారు.స్టేషన్లోని అన్ని రికార్డులను పరిశీలించిన డీఎస్పీ,ప్రతి రికార్డును ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలని అధికా రులను ఆదేశించారు. పెండింగ్లో,ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.అదే విధంగా,అత్యవసర పరిస్థితుల్లో డయల్-100కు ఫిర్యాదు అందిన వెంటనే పెట్రో కార్ సిబ్బంది,బ్లూ కోల్ట్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు,తక్షణ సహాయం అందించాలని ఆదేశించారు. బాధితుడు పోలీస్ స్టేషన్కు రాలేని పరిస్థితుల్లో,పోలీసులే వారి వద్దకు వెళ్లి సంఘటనా స్థలంలోనే ఫిర్యాదు స్వీకరించి,అవసరమైతే అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పోలీసింగ్ను మరింత సమర్థవంతంగా, ప్రజలకు చేరువగా తీర్చిదిద్దాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.అలాగే, ప్రతి పోలీస్ స్టేషన్ను పరిశుభ్రంగా ఉంచుతూ,5ఎస్ విధానాలను పాటించి క్రమశిక్షణతో నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు.ఇట్టి ,కార్యక్రమంలో భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.రమేష్, భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు,అలాగే మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్. కృష్ణ ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణదారుల భద్రత, సంక్షేమానికి పెద్దపీట

- ఘనంగా నమస్తే డే వేడుకలు - మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి




**హాలియా,జూలై14(ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీలో నమస్తే డే వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.కేంద్ర గృహ పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖతో పాటు సామాజిక న్యాయం,సాధికారత మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని అనధికార చెత్త సేకరణదారులకు ఐదు రోజులపాటు ప్రత్యేక ఆక్యు పేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్ శిక్షణ తరగతులు నిర్వహించారు.శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు గుర్తింపు కార్డులు,ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి కమిషనర్ కే.రవీందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న చెత్త సేకరణ దారుల వృత్తిపరమైన భద్రత,వ్యక్తిగత రక్షణ,ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా శిక్షణను అందించామవి తెలిపారు.లబ్ధిదారులు తమ జీవనోపాధిని మెరుగుపరుచుకునేందుకు లభించే ఆర్థిక సహాయాన్ని పిల్లల ఉన్నత చదువుల కోసం,ఋణ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా హాలియా పురపాలక సంఘంలో నమస్తే డే పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా మున్సిపల్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్ చేరుపల్లి ముత్యాలు,కౌన్సిలర్ల ప్రతినిధులు చిట్టిప్రోలు కరుణ సాగర్,మజాహర్ మొహినుద్దీన్, ఎడవల్లి రంజిత్,కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ రషీద్,మున్సిపల్ సిబ్బంది,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్



**గరిడేపల్లి,జూలై 14 (ప్రజా జ్యోతి) :** రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారానే విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని గరిడేపల్లి ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.మండల పరిధిలోని కల్మలచెరువు 'ఎక్స్' రోడ్డు వద్ద గరిడేపల్లి పోలీసులు మంగళ వారం ప్రత్యేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడు తూ నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం,అతివేగం,ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం వల్లే ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.వాహనదారులు నిర్దేశిత వేగ పరిమితిని తప్పనిసరిగా పాటించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీట్బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని,వాహనం నడుపుతూ సెల్ఫోన్లో మాట్లాడటం ప్రాణాంతకమని హెచ్చరించారు.ట్రాఫిక్ నియమాలు శిక్షల కోసం కాదని, ప్రజల ప్రాణ రక్షణ కోసమే రూపొందించబడ్డాయని అన్నారు.ప్రతి వాహనదారు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాల రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి పోలీస్ సిబ్బంది,స్థానిక వాహనదారులు,ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మందుల సామెల్ జన్మదిన వేడకలు



**నాగారం జూలై 14 ప్రజా జ్యోతి:** తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యం లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన వెంకట బిక్షం ఆధ్వర్యంలో భారీ కేక్ను కట్ చేసి కార్యకర్తలు, గ్రామస్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మందుల సామేలు ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఆయన ఆయురారోగ్యాలతో, దీర్ఘాయుష్షుతో వర్ధిల్లుతూ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని ఆ దేవుడిని వేడుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజక వర్గం కో ఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి మండల నాయకులు ఎర్ర యాదగిరి ఏలమకంటి సోమయ్య బయ్యం వెంకన్న బిక్కి శ్రీను బత్తుల కర్ణాకర్ అలకుంట్ల బాలకృష్ణ సర్పంచ్ లు వంగూరి దామోదర్ బుక్క శ్రీనివాస్ వడ్డే వెంకన్న అంబటి శ్రీనివాస్ గూగులోతు రవీందర్ నాయకుల అనంతుల వెంటకయ్య రామ్మూర్తి పరుష రాములు రామ్ రెడ్డి నాగరాజు వెంకన్న బానుప్రకాష్ అనుదీప్ యాకస్వామి శేఖర్ బిక్షం సలీం తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే ప్రాణ రక్షణకు తొలి అడుగు - ఎస్ఐ గోపాల్ రెడ్డి

**- జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన**




**నేరేడుచర్ల,జూలై 14 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ బాధ్యతా యుతంగా వ్యవహరించాలని నేరేడుచర్ల ఎస్ఐ గోపాల్ రెడ్డి సూచించారు. మంగళవారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేరేడుచర్ల పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి యువత అతివేగం,నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్,మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతు న్నాయని తెలిపారు.మైనర్లు వాహనాలు నడపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ, వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండటంతో పాటు హెల్మెట్ ధరించాలని సూచించారు.ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వారవుతారని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతను అలవర్చుకుని కుటుంబ సభ్యులు,స్నేహితుల్లోనూ రోడ్డుభద్రతపైఅవగాహనకల్పించాలని కోరారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నీరజ,అధ్యాపకులు,పోలీసు సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భరోసా సెంటర్ కు వచ్చేవారికి తగిన ప్రాధాన్యం కల్పించాలి

**-న్యాయమూర్తి మాధవిలత ఎస్పీ అక్షంక్ష్ యాదవ్ -ఆర్డీఓ కృష్ణ రెడ్డి**






**భువనగిరి,జూలై 14(ప్రజాజ్యోతి):** యాదాద్రి,భువనగిరి జిల్లా పోలీసు కార్యాలయం, భువనగిరిలో జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్,ఐపీఎస్ అధ్యక్షతన భరోసా సెంటర్ సమీక్ష సమావేశం నిర్వహిం చబడింది.ఈ సమావేశానికి భువనగిరి కోర్టు న్యాయ మూర్తి మాధవిలత,ఆర్డీవో కృష్ణారెడ్డి,అదనపు ఎస్పీ శ్రీ లక్ష్మీనారాయణ,డీఎస్పీలు ఎస్‌హెచ్‌వోలు,వైద్యాధికారులు,భరోసాసెంటర్అధికారులు,మహి ళా శిశు సంక్షేమ శాఖ అధికారులు,కౌన్సిలర్లు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా భరోసా సెంటర్ పనితీరును సమీక్షించిన,జిల్లా ఎస్పీ, మహిళలు మరియు చిన్నారులపై జరిగే హింస, వేధింపుల కేసుల్లో బాధితు లకు త్వరిత,సానుభూతితో కూడిన,మరియు బాధిత కేంద్రిత సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. పోలీసు,న్యాయవ్యవస్థ, వైద్య, మహిళా &శిశు సంక్షేమ,శాఖల మధ్య సమన్వయం పెంపొందించి బాధితులకు చట్టపరమైన సహాయం,వైద్య సేవలు, మానసిక పరామర్శ (కౌన్సిలింగ్),రక్షణ మరియు పునరావాస సేవలను సకాలంలో అందించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేశారు.భరోసా సెంటర్‌కు వచ్చే ప్రతి కేసును తక్షణమే నమోదు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలి.అన్ని శాఖల మధ్య సమన్వయంతో కేసుల దర్యాప్తు మరియు పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలి.బాధితుల వివరాలను పూర్తిగా గోప్యంగాఉంచుతూ,గౌరవప్రదంగా వ్యవహరించాలి.బాధితులకు అవసరమైన కౌన్సిలింగ్, పునరావాస సేవలను సమర్థవంతంగా అందించాలి.పాఠశాలలు,కళాశాలలు గ్రామాలు మరియు పట్టణాల్లో మహిళల భద్రత, బాలల రక్షణ,సైబర్ నేరాల అవగాహన,పోక్సో చట్టం బాల్య వివాహాల నిరోధం గృహ హింస నివారణ మరియు,భరోసా సెంటర్ సేవలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.అత్యవసర సహాయ నంబర్లు మరియు భరోసా సెంటర్ సేవలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి.కేసుల రికార్డులను క్రమబద్ధంగా నిర్వహిస్తూ,పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించాలి.ప్రతి కేసులో ప్రామాణిక విధివిధానాలు (ఎస్ ఓ పి ఎస్ )పాటిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకో వాలి.భరోసా సెంటర్ అనేది మహిళలు, చిన్నారులకు ఒకే వేదికపై సమగ్ర సేవలు అందించే,ముఖ్యమైన వ్యవస్థ అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. బాధితుల్లో ధైర్యం,నమ్మకం పెంపొందించేలా ప్రతి అధికారి నున్నితంగా,బాధ్య తాయుతంగా పనిచేయాలని సూచించారు.సమావేశంలో భరోసా సెంటర్ ద్వారా నమోదు అయిన కేసుల పురోగతి,పెండింగ్ కేసుల స్థితి,వివిధ శాఖల సమన్వ యం,సేవల నాణ్యత మెరుగుదల మరియు భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యాచరణపై సమగ్రంగా చర్చించారు.

# మోతె ఎస్సైకి ఘన సన్మానం




**మోతె, జూలై 14 (ప్రజా జ్యోతి):** ఎస్సైని మోతె మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి యువ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, మోతె మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టాన్ని కచ్చితంగా అమలు చేస్తామని, ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు యువ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని ఎస్సైకి అభినందనలు తెలిపారు.

# బిక్షమమ్మ పార్థివదేహానికి నివాళులర్పించిన -కీసర సంతోష్ రెడ్డి



**మోతె, జూలై 14 (ప్రజా జ్యోతి):** అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన మోతె మండల కేంద్రానికి చెందిన కొత్తపల్లి బిక్షమమ్మ పార్థివ దేహానికి మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కీసర సంతోష్ రెడ్డి మాట్లాడుతూ, బిక్షమమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. భగవంతుడు ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న, బొడ్డు నరసయ్య, గడ్డం రామిరెడ్డి, ఆత్మకూరు గంగయ్య, చల్ల వెంకన్న, చల్ల రవి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**-టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు గంగారపు స్థిత ప్రజ్ఞ**



**హుజూర్ నగర్, జూలై 14 (ప్రజా జ్యోతి):** ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అధ్యక్షులు గంగారపు స్థిత ప్రజ్ఞ అన్నారు. జన జాగరణ యాత్ర ర్యాలీ మంగళవారం హుజూర్ నగర్ లో ప్రవేశించినందున భారీ సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గంగారపు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెండున్నర లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవితకాలం ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగులకు వృద్ధాప్యపు భద్రత కోసం పెన్షన్ అందించవలసిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. 2004 సెప్టెంబర్ నుంచి అమలు చేస్తున్న నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు ఏమాత్రం భద్రత కల్పించడం లేదన్నారు. అనంతరం ఉద్యోగులు,ఉపాధ్యాయులతో కలిసి మంత్రి ఉత్తమ్ క్యాంపు కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,మల్లికార్జున్, చంద్రకాంత్, ఒరుగంటి నాగేశ్వరరావు,బడుగుల సైదులు, పాలూరి అంజయ్య,మణి, కెవి సత్యనారాయణ,ప్రభాకర్ రెడ్డి, తదితరులు,పాల్గొన్నారు.

# నాగారం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఎస్పి



**నాగారం జూలై 14 ప్రజా జ్యోతి:** నాగారం పోలీస్ స్టేషన్ను మంగళవారం సూర్యాపేట జిల్లా డిఎస్పి ప్రసన్నకుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడును పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. రికార్డులను పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కరించడం లో పారదర్శకంగా వ్యవహరించాలని అన్నారు. ఆయన వెంట సి ఐ నాగేశ్వర్ రావు ఎస్ ఐ చిరంజీవి ఏ ఎస్ ఐ భగవాన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఆంజనేయస్వామికి విశేష పూజలు



**హుజూర్ నగర్ జూలై 14 (ప్రజా జ్యోతి):** శ్రీ ఆది వరాహ లక్ష్మీ నరసింహ వేణుగోపాల స్వామి దివ్యక్షేత్రంలోని క్షేత్రపాలకుడు శ్రీ ఆంజనేయస్వామికి మంగళవారం ఉదయం విశేష పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకం, 108 తమలపాకులతో ఆకుపూజ, గంధసింధూర సమర్పణ, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళం, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పాటు ప్రత్యేక పూలదండల అలంకరణతో పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ పూజా కార్యక్రమాన్ని రాంపల్లి జైపాల్ గౌడ్,విజయలక్ష్మి దంపతులు నిర్వహించారు. శాశ్వత ఆకుపూజకు ములుగు లింగం బాబు,సత్యవతి దంపతులు,కర్నాటి శ్రీనివాస్,పద్మావతి దంపతులు, దేవులపల్లి అజయ్,అమిత మంచాల లక్ష్మయ్య,సరస్వతి దంపతులు, శ్రీధర్,కవిత దంపతులు, ప్రసాద్,శిరీష దంపతులు సహకరించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, ధర్మకర్త యరగాని సతీష్, బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, అద్దంకి సంధ్య, పిట్టల గురవయ్య, కస్తల శంకర్,అర్చకులు హరీష్ కుమారా చార్యులు, యరగాని గురవయ్య,ఆలయ సిబ్బంది వై. కిరణ్ గౌడ్, వై. రమేష్, వై. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 14 (ప్రజాజ్యోతి):** ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేసి, వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. మంగళవారం సూర్యాపేట పట్టణంలోని 27వ వార్డులో సర్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతి రోజు కనీసం 2500 ఫారాల లక్ష్యంతో పని చేసి, నిర్దేశిత గడువులోగా పెండింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటర్లు సకాలంలో ఫారాలు పూర్తి చేసి అందజేసేలా చర్యలు తీసుకోవాలని,ఎక్కడా నిర్లక్ష్యం లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. బీఎల్ఓలు ఇంటింటికి తిరిగి ఫారం నింపాలని చెప్పారు. ఓటర్ల సంతకాలను చెక్ చేసుకోవాలని,మ్యాపింగ్ కరెక్ట్ గా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణు మాధవరావు,తహసిల్దార్ సాయి గౌడ్,బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సారా తరలిస్తున్న వ్యక్తి పట్టివేత



**హుజూర్‌నగర్, జూలై 14 (ప్రజాజ్యోతి)** హుజూర్‌నగర్ ఎక్సైజ స్టేషన్ పరిధిలోని పాలకీడు మండలం శూన్యంపాడు తండా గ్రామానికి చెందిన రమావత్ రాముడు అనే వ్యక్తి బజాజ్ పల్సర్ ద్విచక్ర వాహనంపై అక్రమంగా సారాను తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. మంగళవారం ఎక్సైజ్ ఎస్ఐ దివ్య ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో నిందితుడి వద్ద నుంచి 8 లీటర్ల అక్రమ సారాను స్వాధీనం చేసుకొని, తరలింపునకు ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. నిందితుడిపై ఎక్సైజ్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎక్సైజ్ ఎస్ఐ దివ్యతో పాటు కానిస్టేబుళ్లు సుధాకర్, పుట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన వసతి కల్పించాలి : ఎంఈవో పానుగోతు ఛత్రు నాయక్

**- గడ్డిపల్లి ఎస్సీసీడీ బాలుర హాస్టల్ ఆకస్మిక తనిఖీ**



**గరిడేపల్లి,జూలై 14 (ప్రజా జ్యోతి):** గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి ఎస్సీసీడీ (ఎస్సీ) బాలుర హాస్టల్‌ను మండల విద్యాశాఖ అధికారి (ఎంఈవో) పానుగోతు ఛత్రు నాయక్ సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో మొత్తం 160 మంది విద్యార్థులకు గాను 111 మంది హాజరైనట్లు పరిశీలించారు. అనంతరం హాస్టల్‌లోని వంటగది,స్టోర్‌రూమ్, రికార్డులు,తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు,స్నానాల గదులను పరిశీలించి వాటి నిర్వహణపై ఆరా తీశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని,పరిశుభ్రత,క్రమశిక్షణ,చదువుపై పలు సూచనలు చేశారు. అలాగే విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. హాస్టల్‌లో ప్రస్తుతం విద్యార్థులకు సరిపడా వసతి సౌకర్యం లేదని,నిర్మాణంలో ఉన్న రెండు గదులు ఇంకా పూర్తికాలేదని గుర్తించిన ఎంఈవో,సంబంధిత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. విద్యార్థులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే మందుల సామేల్ జన్మదిన వేడుకలు



**నూతనకల్, జూలై 14 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట మల్లారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,సర్పంచులు అనంతుల శ్రీను,పాండవుల లింగన్న,జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్,బానోతు శ్రీను, గుగులోతు దీప శంకర్ నాయక్, లావుద్య జ్యోతి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దరిపెల్లి వీరన్న,నకిరేకంటి వెంకన్న,ఉప్పుల పాపయ్య, బొడ్డుపల్లి అంజయ్య,భూరెడ్డి సంజీవరెడ్డి,చురకంటి చంద్రారెడ్డి, సైరెడ్డి సుధీర్ రెడ్డి,గోరుగంటి రామకిషన్ రావు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,పగిళ్ల అశోక్ రెడ్డి,తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, జటంగి గణేష్ యాదవ్,బొల్క సైదులు యాదవ్,కొరివి గంగయ్య యాదవ్,బయ్య గంగయ్య, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,ముత్యం ప్రసాద్,బంటు క్రాంతి,మూడ్ శంకర్,గుగులోతు రవి నాయక్, బాణాల సుదర్శన్,వీరబోయిన లింగయ్య,మడ్డి లింగయ్య, దేశపంగు మురళి,నకిరేకంటి మధు,బొల్లెపల్లి అశోక్,సమ్మెట సుధాకర్,బొల్లెపల్లి సాయి, పాల్వాయి సూరయ్య,మట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన సంతోష్ రెడ్డి



**మోతె, జూలై 15 (ప్రజా జ్యోతి):** మోతె మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ఓటరు నమోదు ప్రక్రియను మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని స్థానిక బీఎల్ఓ సైదులుతో కలిసి పరిశీలించి, అర్హులైన ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు కార్యక్రమాన్ని వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలనిసంబంధితఅధికారులకుసూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవడంతో పాటు, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు ఉంటే వెంటనే పూర్తి చేసుకోవాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాలి

**సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**









**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూలై 14 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు మెరుగైన మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. పాఠశాలల ఆధునీకీకరణపై ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులతో వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి క్లాస్ రూమ్‌లోనూ సరిపడా గాలి,వెలుతురు ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు కూర్చునే బెంచీలు సౌకర్యవంతంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్, కుమార్, డిఈ రమేష్,ఏఈ ఓబులేష్, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

